ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
సోమవారం 8 సెప్టెంబరు 2025





కామారెడ్డిలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

కేంద్రానికి కనువిప్పు కలిగేలా.. బహిరంగ సభ

- బహిరంగసభతో బీజేపీ ప్రభుత్వం దిగి రావాలి
- బండి సంజయ్, అరవింద్‌లు బిల్లుపై ఎందుకు మాట్లాడడం లేదు
- లక్షల మంది సమక్షంలో కేంద్రం కుట్రలను బయటపెడుతాం
- రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి వేదికపైనే విజయోత్సవ సభ
- ఈనెల 15న 2లక్షల మందితో భారీ బహిరంగసభకు నిర్ణయించాం
- బీఆర్ఎస్ అవినీతిని సాక్షాత్తు కవితనే బయటపెట్టింది
- కవితతో కేసీఆర్ ఆడిస్తున్న నాటకమని అనుమానంగా ఉంది
- టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

కామారెడ్డి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఈనెల 15న సుమారు 2లక్షల మందితో కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించి కేంద్రంపై సమరశంఖం పూరించి సమరభేరి మోగిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ హెచ్చరించారు. కేంద్రం కనువిప్పు కలిగే విధంగా కామారెడ్డి బహిరంగసభ ఉంటుందని అన్నారు. లక్షల మందితో నిర్వహించే ఈ సభ మోదీ, అమిత్‌షాలు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలను ఆరా తీసేవిధంగా ఉంటుందన్నారు. బీసీ బిడ్డలమని చెప్పుకునే బండి సంజయ్, అరవింద్‌లు రిజర్వేషన్లపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బండి సంజయ్ నడవడి, నిర్ణయం బీసీ బిడ్డలాగా లేదన్నారు. బీసీ బిడ్డలు కూడా రిజర్వేషన్లను కూడా ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు. కామారెడ్డిలో జరిగే బహిరంగసభ బీసీల కోసం బీసీల భవిష్యతు మలుపు తిప్పే విధంగా ఉంటుందన్నారు. రిజర్వేషన్లపై బీజేపీ బట్టలు విప్పి బాగోతం బయట పెట్టడానికే కామారెడ్డిలో భారీ బహిరంగసభను నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ కామారెడ్డి నుంచే కాంగ్రెస్ ప్రకటించినందున ఈ వేదిక నుంచే బీసీ రిజర్వేషన్ల విజయోత్సవ సభను నిర్వహించనున్నామన్నారు. కామారెడ్డిలో నిర్వహించే భారీ బహిరంగసభకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచే కాకుండా మెదక్, సిద్దిపేట, సిరిసిల్ల, ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్‌గౌడ్, కొండా సురేఖ, వాకటి శ్రీహరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇటీవల వరదల వల్ల కామారెడ్డి తీవ్రంగా నష్టపోయిందని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి బాధితులను పరామర్శించేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు తాను పర్యటించానని ఆ సందర్భంలోనే కామారెడ్డిలోనే బీసీ బిల్లు ఆమోదంపై విజయోత్సవ సభ నిర్వహించాలని సీఎం నిర్ణయించారన్నారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది అవుతున్నందున బస్సులోనే విజయోత్సవ సభ ఖరారు చేశామన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం మూడు చట్టాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్‌కు నివేదించినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. అయితే గవర్నర్ వద్ద బీసీ బిల్లు ఆమోదం కాకుండా కేంద్రంలో బీజేపీనే అడ్డుకుంటుందని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ తీసుకువచ్చిన చట్టానికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించకుండా కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కేంద్రం తలుచుకుంటే ఒక్క రోజులోనే రిజర్వేషన్లపై చట్టం తీసుకురావచ్చన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు నరేంద్రమోదీ, అమిత్‌షాలను ఒప్పించలేక పోవడం సిగ్గు చేటన్నారు. బీసీ బిడ్డలైన బండి సంజయ్, ఎంపీ అరవింద్‌లు బిల్లుపై ఎందుకు మాట్లాడడం లేదని ఆయన ప్రశ్నించారు. వారు కూడా రిజర్వేషన్లను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బండి సంజయ్ నడవడి నిర్ణయాలు బీసీ బిడ్డలాగా లేవని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు దేవుడి పేరుచెప్పి ఓట్లు అడుగుతున్న బిచ్చగాళ్లుగా మారిపోయారు. బండి సంజయ్ ఉదయం లేస్తే దేవుళ్ల చుట్టూ తిరిగి ఓట్లు అడుగుతున్నాడు. దేశ్‌ముఖ్ మాటలకు నేను కట్టుబడి ఉన్నా. నేను సెక్యూరిటీ లేకుండా ప్రజల మధ్యకు వస్తా. బండి సంజయ్ సెక్యూరిటీ లేకుండా ప్రజల వద్దకు రావడానికి దమ్ముందా అని సవాల్ విసిరారు. ఎవరికి ప్రజలు మద్దతు తెలుపుతారో చూసుకుందామని పీసీసీ చీఫ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమానత్వానికి మారుపేరన్నారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలు అగ్రవర్ణాలకు చెందినప్పటికీ బీసీ రిజర్వేషన్ల కోసం తాపత్రయ పడుతున్నారని (మిగతా 8వ పేజీలో)



విద్యార్థినులను సన్మానిస్తున్న మంత్రులు

లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి

- రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

భిక్కనూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల జ్యోతిబా పూలే పాఠశాలను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులను పరిశీలించి పాఠశాలలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించి విద్యార్థినులతో ముచ్చడించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల్లో వ్యక్తిగత నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని, పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

- క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల పట్ల దృష్టి సారించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని అందులో భాగంగానే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడా పాలసీని తీసుకువచ్చామని, ఇందులో భాగంగా వచ్చే పదేళ్లకు సంబంధించి రాష్ట్రంలో క్రీడాకారులను ఒలంపిక్స్ స్థాయికి తగినట్టు తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రాజంపేట, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ కిసాన్‌సంఘ్ నాయకులు కోరారు. ఆదివారం రాజంపేట రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు మర్రి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వరద బీభత్సం సృష్టించి పంట పొలంలో ఇసుక పేరుకపోయి వరదలకు కొట్టుకుపోయిన పంటలకు అడవి పందులు, కోతుల వల్ల నష్టపోయిన పంటలకు వెంటనే తగిన నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.



రైతువేదికలో సమావేశమైన కిసాన్‌సంఘ్ నాయకులు



సిద్ధరామేశ్వర ఆలయాన్ని మూసివేస్తున్న అర్చకులు, సిబ్బంది

ఆలయాల మూసివేత

భిక్కనూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయాన్ని సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ఆలయ ద్వారాలను మూసివేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది మాట్లాడుతూ రాత్రి 9:56 గంటల నుంచి అర్ధరాత్రి 1:26 గంటల వరకు సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున భక్తులకు సోమవారం సంప్రోక్షణ అనంతరం స్వామివారి దర్శనం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 12:15 గంటలను ఆలయాన్ని మూసివేశామని ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగ్రహణం అనంతరం సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ, అభిషేకం అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ తిరుమల దేవస్థానంలో..

బీర్కూర్: మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల ఆలయ ప్రధాన ద్వారాలు ఆలయ అర్చకులు ఆదివారం ఉద యం 11 గంటలకు మూసి వేశారు. సోమవారం ఉదయం ఆరు గంటలకు సుప్రభాత సేవ సమయంలో తిరిగి ద్వారాలు తెరిచి ఆలయ సంప్రోక్షణ చేయనున్నట్లు అర్చకులు తెలిపారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి భక్తులకు దర్శనాలు ప్రారంభం అవుతాయన్నారు.



టీటీడీ ప్రధాన ద్వారం మూసివేస్తున్న దృశ్యం

పల్లెల్లోకి పాలనాధికారులు



- ఇటీవల జీపీవోలకు నియామకపత్రాలు అందించిన సీఎం
- ఇప్పటికే పలు జిల్లాల్లో జీపీవోలకు పోస్టింగ్‌లు
- నేడో, రేపో కలెక్టరేట్‌లో కౌన్సెలింగ్
- మెరిట్ ప్రాతిపాదికన పోస్టింగ్‌లు
- సొంత నియోజకవర్గంలో నో ఛాన్స్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి, భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం అమలు చేస్తోంది. ఈ చట్టాన్ని గ్రామస్థాయిలో పకడ్బందీగా అమలు చేయడానికి గ్రామపాలనాధికారుల వ్యవస్థను తీసుకువచ్చింది. ప్రతీ గ్రామానికి జీపీవోను నియమించాలని నిర్ణయించింది. ఇందుకోసం పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు అవకాశం కల్పించింది. అందుకు ఇష్టమైన వారు ఆప్షన్ పెట్టుకోవాలని సూచించింది. వారికి రెండు దఫాల్లో పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారిని జీపీవోలుగా నియమించింది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. జిల్లాలో జీపీవోలుగా 363 మంది ఉండగా వీరికి నేడు, రేపో కలెక్టరేట్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్‌లు ఇవ్వనున్నారు.

నేడో, రేపో కలెక్టరేట్‌లో కౌన్సెలింగ్

జిల్లాకు కేటాయించిన జీపీవోలకు నేడో, రేపో కలెక్టరేట్‌లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. పరీక్షల్లో వచ్చిన మెరిట్ ఆధారంగా స్థానికత వివరాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి అనంతరం వారికి పోస్టింగ్ ఆర్డర్‌లు ఇవ్వనున్నారు. జిల్లాలో 474 రెవెన్యూ గ్రామాలు ఉండగా గ్రామ పాలనాధికారులు సరిపోను లేనందున క్లస్టర్‌లుగా ఏర్పాటు చేసి పోస్టింగ్‌లు ఇస్తారు. గతంలో 261 క్లస్టర్‌లు ఉండగా వాటిని తగ్గిస్తారా లేదంటే పెంచుతారా అనేది కౌన్సెలింగ్ సమయంలో తేలుతోంది. అయితే జీపీవో పోస్టులకు మొదట దరఖాస్తు చేసుకున్న వారికి మొదట పరీక్షలు నిర్వహించి పాసైన వారికి స్టేట్ ర్యాంకు కేటాయించారు. రెండో సారి దరఖాస్తు చేసుకున్న వారికి ఆ తర్వాత పరీక్షలు నిర్వహించి ర్యాంకులు కేటాయించారు. ఇతర జిల్లాలో ఇప్పటికే జీపీవోలకు పోస్టింగ్‌లు ఇవ్వగా జిల్లాలో కొద్ది సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. దరఖాస్తులు, పరీక్షలు వేరువేరు సమయాల్లో నిర్వహించినప్పటికీ రెండు పరీక్షలకు సంబంధించిన ర్యాంకులన్నీ ఒకే దగ్గర ప్రకటించడంతో గతంలో మొదట పరీక్షలు రాసి ఫలితాలు వెలువడిన వారికి ఆ సమయంలో వచ్చిన ర్యాంకుకు ఇప్పుడు వచ్చిన ర్యాంకుకు తేడా వస్తుందని పలువురు జీపీవోలు పేర్కొంటున్నారు. ఇతర జిల్లాలో మాదిరిగా మొదట పరీక్షలు రాసిన వారికి వచ్చిన ర్యాంకుల ఆధారంగా మొదట కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు ఇవ్వాలని ఆ తర్వాత రెండోసారి పరీక్షలు రాసిన వారికి రెండోసారి కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు ఇవ్వాలనే వాదనలు వినిపిస్తున్నారు.

సొంత నియోజకవర్గంలో నో ఛాన్స్

గ్రామపాలనాధికారులుగా నియమితులైన వారికి సొంత నియోజకవర్గంలో కాకుండా పొరుగు నియోజకవర్గంలో పోస్టింగ్ ఇవ్వనున్నారు. రాత పరీక్షల్లో వచ్చిన మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్‌లో తొలుత ప్రాధాన్యం ఇస్తారు. పీహెచ్‌సీ, విడో, మెడికల్ గ్రౌండ్స్‌తో పాటు స్పౌజ్ ఉన్న వారికి ప్రత్యేక కేటగిరిలో పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు. వారికి సొంత మండలం కాకుండా పక్కన మండలంలో పోస్టింగ్ ఇస్తారు. మిగితా వారికి సొంత నియోజకవర్గంలో ఇవ్వకూడదనే నిబంధన ఉంది. జీపీవోలు గ్రామస్థాయిలో రెవెన్యూ, పరిపాలన సేవల సమన్వయకర్తలుగా ఉండాలి. ధ్రువపత్రాల జారీకి సంబంధించి విచారణ చేయాలి. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నీటి వనరులను కాపాడాలి. సర్వేయర్లకు సహకరించి, భూ వివాదాలను పరిష్కరించాలి. విపత్తుల సమయంలో దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టడంతో పాటు గ్రామాల్లో అత్యవసర సేవలు అందించాలి. ఎన్నికల విధుల్లో సిబ్బందికి సాయం చేయాలి. మండలంలోని అధికారులతో సమన్వయంతో కలిసి పని చేయాలి. ప్రభుత్వం, భూపరిపాలన ప్రధాన కమిషనర్, కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయి అధికారులు ఏ పని అప్పగించినా చేయాల్సి ఉంటుంది.

కాంగ్రెస్‌లో సమన్వయ లోపం

- బహిరంగసభకు ముందే బయటపడ్డ అసంతృప్తి
- సభా స్థలం పరిశీలన వద్ద ఓ మంత్రి ఎమ్మెల్యే మధ్య మాటలు
- సభా వేదికపై అలకబూనిన సదరు మంత్రి
- కార్యకర్తల మధ్య చర్చనీయాంశం

కామారెడ్డి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీసీ రిజర్వేషన్ విజయోత్సవ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతల మధ్య సమన్వయం లోపించినట్లు ఆ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశం అయింది. సభ స్థలాన్ని పరిశీలించే సమయంలో ఓ మంత్రి, ఎమ్మెల్యే మధ్య మాటలు చోటు చేసుకోవడంతో ఉమ్మడి జిల్లాలకు చెందిన ముఖ్యనేతలను ఆశ్చర్యానికి గురి చేసింది. సగం క్యాబినేట్ మంత్రులు కామారెడ్డిలో కార్యక్రమం నిర్వహించినప్పటికీ ఆ పార్టీ ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలు పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. కామారెడ్డి వేదికగా బీసీ రిజర్వేషన్ల భారీ బహిరంగసభను అధిష్ఠానం నిర్వహించాలని నిర్ణయించగా ఓ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంటున్నప్పటికీ.. ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతల మధ్య సమన్వయం శ్రేణులను ఇబ్బందులకు గురిచేస్తోంది. సమన్వయం లేకుంటే సభకు పెద్ద మొత్తంలో జనాన్ని తరలించడం కష్టమని పార్టీ వర్గాల్లో చర్చసాగుతోంది.

ఓ మంత్రి, ఎమ్మెల్యే మధ్య మాటలు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే కామారెడ్డి వేదికగానే బీసీ రిజర్వేన్ల బహిరంగసభను ఈనెల 15న నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. దీంతో సభ ఏర్పాట్లపై పరిశీలించేందుకు 5గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరిల బృందం ఆదివారం కామారెడ్డిలో పర్యటించారు. అయితే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని, ఇందిరా గాంధీ స్టేడియాన్ని మంత్రులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల నుంచి పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అయితే సభ స్థలం పరిశీలించే సమయంలో ఓ మంత్రి, ఎమ్మెల్యేకు మధ్య మాటమాట పెరిగినట్లు కార్యకర్తలు చర్చించుకున్నారు. దీంతో ఆయా ప్రజాప్రతినిధులకు చెందిన వర్గాల వారు వేర్వేరుగా సభ స్థలాన్ని పరిశీలించడం చర్చనీయాంశమైంది. ఇలా మంత్రులు, ఎమ్మెల్యేలంతా కలిసి స్థలాన్ని పరిశీలించకపోవడం ఏమిటని కార్యకర్తలు చర్చించుకున్నారు. సదరు మంత్రి సన్నాహక సమావేశంలో వేదికపై అలకబూనినట్లు శ్రేణుల్లో చర్చ జరగడం గమనార్హం.



ప్రమాదంలో దెబ్బతిన్న షబ్బీర్‌అలీ కారు

మంత్రుల కాన్వాయ్‌లో తప్పిన ప్రమాదం

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 15న నిర్వహించే బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించి శుభం కన్వెక్షన్‌లోని కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశానికి వెళ్తున్న మంత్రుల కాన్వాయ్‌లో మధ్యలోకి ఓ కారు రావడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి చెందిన వాహనం కాన్వాయ్‌లో వెళ్తుండగా ఓ కారు మధ్యలోకి వచ్చింది. షబ్బీర్‌అలీ వాహన డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రమాదాన్ని తప్పించే ప్రయత్నం చేయగా దీంతో డివైడర్ తగిలి వాహనం మాత్రం డ్యామేజ్ అయింది. ఆ సమయంలో షబ్బీర్‌అలీ, మంత్రి సీతక్క వాహనంలో ఉండడం, ఆయన కారులో ప్రయణిస్తున్న ఎవరి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ముగిసిన జెండా జాతర

- ఊరేగింపుగా నిజామాబాద్‌లోని పులాంగ్ వరకు జెండా
- భక్తులతో కిటకిటలాడిన గోల్‌హనుమాన్ చౌరస్తా, పులాంగ్

7

మౌలిక సదుపాయాలు లేని బస్ స్టేషన్

- సౌకర్యాలు లేక ప్రయాణికుల పాట్లు
- మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించిన ఆర్టీసీ అధికారులు



7

ఆరోగ్య కేంద్రాల నిర్వహణ అధ్వానం

- విధులకు డుమ్మా కొడుతున్న సిబ్బందిపై చర్యలు శూన్యం
- ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా వైద్యం అంతంత మాత్రమే



7

క్రైం సమాచారం

పోలీస్ వాహనం అద్దాలు పగులకొట్టిన ఆకతాయిలు



పోలీసు వాహనాన్ని రాళ్లతో కొట్టిన ఆకతాయిలు

భీమ్‌గల్ రూరల్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బడా భీమ్‌గల్ గ్రామంలో వినాయక నిమజ్జన బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసుల వాహ నంపై ఆదివారం ఉదం నాలుగు గంటల సమయంలో కొందరు ఆకతాయిలు రాళ్లు రువ్వారు. శనివారం రాత్రి ప్రారంభం అయిన వినాయకుని శోభయాత్ర ఆదివారం ఉదయం నాలుగు గంటల వరకు అలాగే కొనసాగుతూ ఉండడంతో మండప నిర్వహకులను పోలీసులు మందలించారు. వెంటనే వెళ్లి పోవాలని సూచించారు. దీంతో కొందరు యువకులు వాహనం వెనక నుంచి రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో పోలీస్ వాహనం వెనుక అద్దాలు పూర్తిగా పగిలి పోయి కిందపడింది. కాగా రాళ్లతో దాడి చేసిన ముగ్గురు యువకులను పోలీ సులు అదుపులోకి తీసుకొని ఠానాకు తరలించి కేసు నమోదు చేసినట్లు సమా చారం. విధులకు ఆటంకం కలిగించి ప్రభుత్వ వాహనం అద్దాలు పగులగొట్టిన ఆకతాయిలపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాల సీజ్



జేసీబీ, ట్రాక్టర్‌ను సీజ్ చేసిన పోలీసులు

భీమ్‌గల్‌రూరల్,సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి):మండలంలోని బెజ్జోరా గ్రామంలో కప్పల వాగు నుంచి ఆదివారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో బీజేపీతో ట్రాక్టర్‌లలో ఇసుకలోడ్ చేసి అక్రమంగా ఇసుకతరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు అక్కడికి చేరుకుని బీజేపీ, ఒక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బెజ్జోరా గ్రామంలో కప్పల వాగు నుంచి ట్రాక్టర్‌లలో ఇసుకలోడ్ చేస్తున్న జేసీబీ నెంబర్ గల వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. జేసీబీ యాజమాని మల్లెల స్వామి ఏ1గా,డ్రైవర్ దేశాబోయిన రవికుమార్ ఏ2గా, ఏ3గా ఇసుక ట్రాక్టర్ యాజమని ఈర్ల మహేందర్‌పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

లిఫ్ట్ మోటార్లకు మరమ్మతులు చేయించాలని వినతి


గోదావరిలె నీట మునిగిన నాళేశ్వర్ లిఫ్ట్(ఫైల్)

నవీపేట,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదలతో మండలంలోని నాళేశ్వర్ లిఫ్ట్ నీట మునగడంతో అందులో ఉన్న మోటార్లతో పాటు కరెంట్ ట్రాన్స్‌పార్మర్‌లు దెబ్బతిన్నాయని వెంటనే వాటికి మరమ్మత్తులు చేయించాలని పలువురు స్థానికులు ఆదివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహానికి వారు తరలివెళ్లారు. మోటార్లు పాడైపోవడంతో మండలంలోని నాళేశ్వర్, తుంగిని గ్రామాలకు చెందిన సుమారు 1695 ఎకరాల ఆయకట్టు పరిస్థితి ఇబ్బందిగా మారిందని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ మేరకు వరదలతో పలు చోట్ల పంటలు దెబ్బతినగా ఇప్పుడు పొట్టదశలో ఉన్న వరిపంట నీట ఎద్దడికి దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ జే.రాంచందర్, నాళేశ్వర్ మాజీ సర్పంచ్ సరిన్, లిఫ్ట్ డైరెక్టర్లు శ్రీకాంత్, గణేష్, కిరణ్, బాబు, గంగాధర్, పలువురు రైతులు ఉన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం


కొత్తపల్లి సబ్ స్టేషన్‌లో వీసీబీని ప్రారంభిస్తున్న డీఈ ముక్తార్

కోటగిరి,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగానికి, గృహ వినియోగానికి నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే తమ లక్ష్యమని బోధన్ ట్రాన్స్‌కో డీఈ ఎండీ ముక్తార్ పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి సబ్ స్టేషన్‌లో ఆదివారం కొత్త వీసీబీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు నూతన వీసీబీని ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. విద్యుత్ సిబ్బంది భద్రతతో పని చేయాలని సూచించారు. విద్యుత్ పనులలో రైతులు సొంతంగా పనులు చేపట్టవద్దని సమస్యలు ఉంటే తమ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ తోట రాజశేఖర్, ఏఈ బుజ్జిబాబు, విద్యుత్ సిబ్బంది ప్రేమ్‌దాస్, వెంకటేశం, రాజు గౌడ్, రవి, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన సఫాయి కార్మికులు


తరలివెళ్తున్న సపాయి కార్మికులు

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి):తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పంచాయతీ, మున్సిపల్ కార్మికుల వేత నాలు పెంచి పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయు రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సుకు వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు, సపాయి కార్మికులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీ యు నాయకుడు దాసు, పంచాయితీ మున్సిపల్ వర్కస్ యూనియన్ జిల్లా కార్యదర్శి అబ్దుల్, కార్మికులు సొప్పరి గంగాధర్, సాయిలు, శేఖర్, రాజన్న, గణేష్ పాల్గొన్నారు.

కుకునూర్, నవాబ్ లిఫ్టుల ద్వారా చెరువులు నింపాలి



విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్, సెప్టెంబరు, 7(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామ లిఫ్టు పడిగెల, నవాబ్ లిఫ్టులను ప్రారంభించి వాటిద్వారా చెరువులను నింపాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కుకునూర్ విడిసి సభ్యులు , నవాబ్ లిఫ్టు కమిటీ సభ్యులు ఆదివారం వేల్పూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ప్రశాంత్‌రెడ్డిని కలిసి తమ లిఫ్టుల ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులు సీఈ, ఈఈ అధికారులతో ప్రశాంత్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. ఆయా లిఫ్టులలో ఏమైనా చిన్నచిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించి లిఫ్టులను ప్రారంభించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సీజన్ ప్రారంభించక ముందే లిఫ్టులలోని మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు అన్ని సిద్ధంగా ఉన్నా యా లేనిది చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల దేనని అన్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌లు తెప్పించి నవాబు లిఫ్టును, కుకునూర్ లిఫ్టును ఆన్‌చేసి నీటిని విడుదల చేయాలని సూచించారు. కుకునూర్ లిఫ్టులోని మోటర్లు ఇసుకలో కూరుకుపోయాయని వాటికి మరమ్మతులు చేసి లిఫ్టును ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టులో 45 టీఎంసీలు ఉన్నప్పుడే చెరువులు నింపి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని, ప్రస్తుతం వందలాది టీఎంసీ నీళ్లు సముద్రం పాలయ్యాయని ఆయన అన్నారు. ఎస్సారెస్పీలో పూర్తి స్థాయిలో నీళ్లు ఉన్నందున వెంటనే గుత్ప, చౌట్‌పల్లి హన్మాం త్‌రెడ్డి లిఫ్టులు ప్రారం భించి చెరువులను నింపాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మేటనెన్స్ లేక వెన్నంటి లిఫ్టు సంబంధించిన కాపర్ కాయిల్స్, ఇతర లిఫ్టు సామగ్రిని ఎత్తుకపోయారని వాటిని రీ స్టోర్ చేసి పల్లికొండ లిఫ్టు కూడా ప్రారం భించాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఫోన్‌ద్వారా ఆదేశించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ముప్కాల్:విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు సొంతఊరికి పేరు తీసుకు రావాలని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాల్కొండ మండల కేంద్రం లోని పాండురంగ ఫంక్షన్ హాల్‌లో వ్యాపార వేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి సహకారంతో విద్యా ర్థులకు క్రీడా పరికరాలు , క్రీడా దుస్తువుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాలోని సుమారు 40 పాఠశాలలకు రూ. 20 లక్షలు విలువచేసే క్రీడా పరికరాలు, క్రీడా దుస్తువులను ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏనుగు దయానంద్‌రెడ్డి గుప్తదానాలు చేసే వ్యక్తి అని తాను చేసే దానాల గురించి ప్రచారం చేసుకోని గొప్ప మనసు ఉన్న మనిషి అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కష్టపడి పైకి వచ్చిన దయానంద్‌రెడ్డి ఎంటెక్ పూర్తి చేశాక చిన్న వ్యాపా రం ప్రారంభించి ఒక పారిశ్రామిక వేత్తగా ఎదిగార న్నారు.గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో తాను చదు వుకున్నప్పుడు పడిన ఇబ్బందులు గుర్తు చేసుకొని ప్రస్తుత విద్యార్థులకు అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నభావనతోరూ.కోట్లాది వెచ్చించి కంప్యూ టర్లు, సైన్స్ ల్యాబ్ లు,డెస్క్ బేంచీ లు, క్రీడా పరికరాలను అంద జేస్తు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారన్నారు.దయానంద్ రెడ్డిని స్ఫూ ర్తిగా తీసుకుని మరి కొందరు దాతలు ప్రభుత్వ పాఠశాలలకు సహాయం చేయడానికి ము ందుకు రావాలని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కోరారు. సొంత గ్రామమైన చిట్టాపూర్ ప్రాథ మిక పాఠశా లను దత్త తా తీసుకొని పై చదువు లకు పాఠశాల లకు వెళ్లడానికి ఆటోలను ఉచితం గా సమకూ ర్చాల న్నారు. విద్యార్థులుపట్టుదలతో చదివి ఉన్నత స్థానా ల్లో నిలవాలని తద్వారా ఇతరులకు సేవా చేసేం దుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.


వీడీసీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

భీమ్‌గల్/వేల్పూర్,సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రానికి చెం దిన పలువురు బాధితులను మాజీ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. బీఆర్‌ఎస్ నాయకుడు తాహెర్‌తన తల్లి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే కర్ని గల్లికి చెందిన నల్లూరి లింబాద్రి చేయి విరగడంతో ఆయనను కూడా పరామర్శించారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు రవి, ఆర్మూర్ మహేష్, బోదిరె నర్సయ్య, పర్స నవీన్, రహమాన్, సుజి ల్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

వేల్పూర్: అంక్సాపూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను ఆదివారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు బబ్బుర్ (గడ్కోల్)సంతోష్ వారి నాన్న బబ్బుర్ నడ్పి మల్లయ్య, ఆర్మూర్ మల్లయ్య, జనార్ధన్ తల్లి ఆర్మూర్ గంగవ్వ, బోడొల్ల రాజు వారి నాన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందా డు. అయన వెంట టీఆర్‌ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షుడు నాగాధర్‌రెడ్డి,మాజీసర్పంచ్ఎడ్లరాజేశ్వర్, నాయకులు తదితరులున్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి


వినతిపత్రాన్ని ఇస్తున్న గంగాసరం గ్రామస్థులు

డొంకేశ్వర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గంగసరం, దత్తాపూర్ గ్రామస్తులు వేరువేరుగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆర్మూర్‌లోని అయన నివాసంలో కలిసి గ్రామంలో ఉన్న సమస్య లను వివరించారు. గంగాసరం, దత్తాపూర్, రెండు గ్రామాలకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. దత్తాపూర్ గ్రామంలో సిసి డ్రైనేజీ, రోడ్డుకు, ఐదు లక్షల రూపాయల ప్రొసిడింగ్ కాపీని అందించారు. ఈ కార్యక్రమంలో మోతే చిన్న సాయ న్న, స్రవంతి, సుంకరి రాజు, కొట్టే భూమన్న, పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో పలు ఆలయాల మూసివేత


బోధన్ ఏకచక్రేశ్వర ఆలయాన్ని మూసివేస్తున్న దృశ్యం


జానకంపేటలో..


సలాబత్పూర్‌లో..

బోధన్,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): ఆదివారం రావు గ్రహస్త సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా ఆనవాయితీ, ఆచారం ప్రకారంగా దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారుల ఆదేశానుసారంగా బోధన్‌లోని ఏకచక్రేశ్వర శివాలయంతో పాటు మారుతి మందిరంను మూసి ఉంచారు. ఈ సందర్భంగా వేద పండితులు గణేష్ మహరాజ్, ప్రవీణ్ మహరాజ్‌లు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 11:30 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మూసి వేయడం జరిగిందని, తిరిగి సోమవారం ఉదయం 5గంటలకు దేవాలయాలు తెరవబడుతాయని, 7గంటల నుండి భక్తులు యధావిధిగా ఆర్జిత సేవలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జానకంపేట శ్రీలక్ష్మి నర్సింహ ఆలయం మూసివేత

ఎడపల్లి, సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): ఆదివారం రావు గ్రహస్త సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా ఆనవాయితీ, ఆచారం ప్రకారంగా దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారుల ఆదేశానుసారంగా ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి ఆలయాన్ని మూసి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రాత్రి 11:30గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మూసి వేయడం జరిగిందని, తిరిగి సోమవారం ఉదయం 5గంటలకు దేవాలయాన్ని తెరవడం జరుగుతుందన్నారు.

సలాబత్పూర్ ఆంజన్న ఆలయం మూసివేత

మద్నూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని మండలంలోని దేవాలయాలను అర్చకులు ఆదివారం మధ్యాహ్నాం మూసివేశారు. సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయాన్ని మూసివేశారు. ఆలయాన్ని మూసి వేసే ముందు దేవాలయాల్లో నివేదనలు సమర్పించి ఆలయ ద్వారాలు మూసివేశారు. సాయంకాల దర్శనాలు ఉండవని అర్చకులు వెల్లడించారు. గ్రహణం తర్వాత సెప్టెంబర్ 8 ఉదయం ఆలయాన్ని మొత్తం కడిగి శుభ్రం చేసి గణపతి పూజ పుణ్య హావచనం పంచగవ్య సంస్కారం చేసి విగ్రహాలకు అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం ఇవ్వబడుతుందని ప్రధాన అర్చకులు వేణు వెల్లడించారు.

జీఎస్టీ భారం తగ్గించిన ఘనత ప్రధాని మోడీదే

● బీజేపీ మండల అధ్యక్షుడు మార ముత్యంరెడ్డి


మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

మెండోర,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి):సామాన్య ప్రజలపై భారంగా మారుతునన జీఎస్టీ వివిధ రకాల నిత్యావసర వస్తువులపై తగ్గించిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మార ముత్యంరెడ్డి అన్నారు. మండ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార ముత్యం రెడ్డి మాట్లాడుతూ సామాన్యుల కష్ట సుఖాలు తెలిపిన వ్యక్తిగా మోడీ జీఎస్టీని నిత్యావసర వస్తువులపై తొలగించారని సామాన్య ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి పరిష్కరించే మోడీలాంటి ప్రధాని దేశానికి ఉండటం అదృష్ట అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నోముల సాయిరెడ్డి, అల్లకొండ ముత్యం, కిష్టారెడ్డి, రాజేశ్వర, పల్లె లింగారెడ్డి, కొమ్ముల రమేష్, ముస్కు రాజారెడ్డి, సతీష్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

» బీజేపీ బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మోహన్

వేల్పూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యార్థులే గెలుపే లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్న గారి మోహన్ సూచించారు. ఇటీవల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనా నోముల నర్సారెడ్డిని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.బీజే పీగెలుపేలక్ష్యంగాపనిచేస్తానని నోములనర్సారెడ్డి అన్నారు.ఈకార్యక్ర మంలో బీజేపీ నాయకులు కొలిప్యాక మోహన్ రెడ్డి, పన్నాల శివపాల్,కార్యకర్తలు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక


కోటగిరిలో సీనియర్ సిటిజన్ల ఏర్పాటైన కార్యవర్గం

కోటగిరి,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆదివారం వయోవృద్ధుల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్ల సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గర్‌దాస్ గంగారాం, కోశాధికారిగా విఠల్, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ రావు, మోహన్ రావు, మోహన్, సహాయ కార్యదర్శులుగా అశోక్, కప్ప రాజయ్య, తోట శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ప్రభాకర్, రమేష్, శ్రీదర్, శివయ్య, విఠల్ సెట్, గంగాధర్ దేశాయ్, బర్ల గంగారాం, తాటి వీరేశం తదితరులున్నారు.

పెన్షనర్లను మోసగిస్తున్న ప్రభుత్వాలు

ఆర్మూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పెన్షనర్‌ల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా మోసం చేస్తు న్నాయని రిటైర్డ్ ఏసీపీ గంగారాం అన్నారు. ఆర్మూర్‌లోని ఎంఆర్ గార్డెన్‌లో తెలంగాణ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆర్మూర్ ద్వితీయ మహాసభ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు బాబా గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కార్యాలయంలో పనిచేస్తున్న ఒకరికి పెన్షన్ రావడం మరొకరికి పెన్షన్ రాకపోవడం అన్యాయం అన్నారు. బడ్జెట్ మొత్తం ఉద్యోగుల కోసం, పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వాలు చెప్పడం అవస్తవమన్నారు. జిల్లా అధ్యక్షుడురామోహ న్‌రావు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం అన్ని కార్పోరేట్, ప్రైవేట్ ఆసుపత్రిలో అందేలా చూస్తామని ప్రభుత్వం హామి ఇచ్చినప్పటికి ఇం తవరకు కార్యారూపం దాల్చలేదన్నారు.రూ.లక్షలాది వెచ్చించి వ్యక్తిగతంగా పెన్షనర్లు వైద్యం చేయించకుంటున్నారన్నారు. అనేక ఏళ్లు గా ప్రజల, ప్రభుత్వం కోసం పనిచేసిన వారి చి వరి రోజుల్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాకా రం అందకపోవడం అన్యాయమని వర్కింగ్ ప్రె సిడెంట్ ఈవీఎల్ నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు డీఏఇవ్వకుండా పెన్షన్ రివిజన్ లేకుండా చేసేందుకు చట్టం తీసుకొచ్చిం దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శిల్పాహన్మాండ్లు,జార్జ్ బన్సిలాల్, సాంబ శివరావ్, రాధకిషన్, సాయన్న, శంకర్, రాజేం దర్, లింబాగౌడ్,సమద్,రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థి సంఘంలో చేరిన బంజార నాయకులు

బోధన్,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): బోధన్‌లో ఆదివారం గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జాదవ్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో బంజారా యువకులు అధిక సంఖ్యలో చేరారు. ఈ సందర్భంగా జాదవ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ఎల్లవేళలా బంజారా జాతి శ్రేయసు కోసం, బంజారాల రిజర్వేషన్ కోసం, బంజారాలకు మంత్రి పదవి కోసం, బంజార విద్యార్థిని, విద్యార్థుల కోసం కృషి చేస్తానన్నారు. బంజార జాతికి ఎక్కడ అన్యాయం జరిగిన ఉద్యమాలు చేసి వారికి న్యాయం జరిగేలా పాటుపడతామన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి జాదవ్ ప్రవీణ్ నాయక్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వర్ని మండల కమిటీని నియమించారు. అధ్యక్షులు గుగులోత్ రాకేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పీ.కళ్యాణ్ నాయక్, ఉపాధ్యక్షులుగా నితిన్ నాయక్, కోశాధికారిగా శ్రీకాంత్ నాయక్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర బంతినాయక్, ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, కోశాధికారి పవన్ నాయక్ పాల్గొన్నారు.

గణనాథుడికి ఘన వీడ్కోలు

కోటగిరి,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): కోటగిరి, పోతంగల్ మండలాల్లో ఆదివారం తెల్లవారుజామున గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. ఆయా గ్రామాలలో 11రోజుల పాటు విశిష్ట పూజలందుకున్న గణనాథుడికి విశిష్ట పూజలు అందించారు. నిమజ్జనాన్ని పురస్కరించుకుని గ్రామాలలో శోభాయాత్ర కన్నుల పండుగా సాగింది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువులో గణనాథుడిని నిమజ్జనం చేశారు.

ఆలయానికి మైక్ సెట్ విరాళం

నవీపేట,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచలోని అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి దానధర్మ ట్రస్టు నిర్వాహకులు వెంకట్ ఊట్కూరి అనే ఎన్ఆర్ఐ మైక్‌సెట్‌ను విరాళంగా పంపించారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు గ్రామాలలోని ఆలయాలకు సైతం దూప, దీప నైవేద్య సామాగ్రిని ఆయన వితరణ చేస్తుంటారు. అందులో భాగంగా ట్రస్టు నిర్వాహకులు నరేష్ సంబంధిత మైక్ సెట్‌ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిలు, విజయ్ కుమార్, లక్ష్మణ్, లాలురాం, రాధాకిషన్, యోగేష్, దామోదర్, ఆలయ పూజారి ప్రభు తదితరులున్నారు.

భవన నిర్మాణ పనులకు భూమి పూజ

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు 7:(ఆంధ్రజ్యోతి) మండలంలోని బషీరాబాద్ గ్రామంలో సఖ్యత భవన నిర్మాణాకి 10లక్షల రూపాయలు మంజూరికాగా ఆదివారం నిర్మాణ పనులకు కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకెట రవి భూమిపూజ చేశారు. గ్రామంలో సఖ్యత భవన నిర్మాణ నిమిత్తం బాల్కొండ నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ10 లక్షల మంజూరీ చేయించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీన్, బుచ్చిమల్లయ్య, శ్రీరాములు,మురళి,నర్రభూమేశ్వర్,సభ్యులు పాల్గొన్నారు.

జాన్కంపేట్‌లో బియ్యం పంపిణీ


కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులు బియ్యం తీసుకుంటున్న దృశ్యం

వేల్పూర్,సెప్టెంబరు,7(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో కొత్తగా రేషన్ కార్డులు వచ్చిన లబ్దిదా రులకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణీ కార్యక్ర మం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మా ట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు నోచుకోకపోడంతో గత 10 సంవత్సరాలు పలు ఇబ్బందులు పడ్డారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ బడుగు బలహీన వర్గాల కుటుంబాల వారికి కొత్తగా రేషన్ కార్డుల ద్వారా బియ్యం తీసుకుంటున్న లబ్దిదారులు హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు జేమ్స్ గంగారెడ్డి, జీజీరెడ్డి, సౌడ శ్రీని వాస్, ఎల్ వినోద్, కిషోర్‌గౌడ్, ఎస్. వినోద్, సోమ ప్రభాకర్ రెడ్డి, తాళ్ల పద్మరావు, శోభన్, సురేష్, గాంధీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవీపేట,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయలుగా ఎంపికైన వారికి సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంఈవో అశోక్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధ్యాహ్నాం 1:30గంటలకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 25మంది ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.

చర్చిలో టీచర్స్ సండే

బోధన్,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని హోలీ ట్రినిటీ చర్చి రాకాసిపేట్ ఆధ్వర్యంలో ఆదివారం టీచర్స్ సండే కార్యక్రమం నిర్వహించారు. రాకాసిపేట పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారిని సన్మానించారు. ఈ సందర్భంగా చర్చి ఇన్‌చార్జి రెవరెండ్ కే.రూబేన్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని, నేటి తరం విద్యార్థులను రేపటి భావి తరానికి ఉత్తీర్ణులు తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. టీచర్స్ డే సందర్భంగా అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిలో ఉంది

బోధన్,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిలో ఉందని లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ అమర్‌నాథ్ రావు, జీ.బాబురావులు అన్నారు. ఆదివారం గురు పూజోత్సవం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందిస్తూ మెమోంటోలను అందజేశారు. బోధన్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పెంటాకలాన్ పాఠశాలలో జీవనశాస్త్రంలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.అబ్బయ్యతో పాటు బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎయిడెడ్స్ హరిజన సుధార్ కమిటీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కొలిచెలిమేల సుహాసినిల సేవలను అభినందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా శాలువాలతో సన్మానించారు.



ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న దృశ్యం



మంచినీటిలో జలగ ఉన్న దృశ్యం

మంచినీటిలో జలగ కలకలం

ఎడపల్లి, సెప్టెంబర్ 7(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండల కేంద్రంలోని కల శంకర్ అనే వ్యక్తి తన ఇంటి వద్ద గల మంచినీటి కుళాయి నీటిని ఆదివారం ఉదయం పట్టుతుండగా మంచినీటిలో జలగ కనిపించడంతో ఆందోళనకు గురయ్యాడు. నిత్యం ఈ నీటినే తాగుతామని ఇందులో జలగ రావడంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలుషితం కాని శుద్ధమైన మంచినీటిని అందించాలని ఆయన అధికారులను కోరారు.

● శుద్ధమైన మంచినీటినే సరఫరా చేస్తున్నాం..

రోహిత్, గ్రిడ్ ఏఈ

మంచినీటిలో జలగ విషయమై మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ రోహిత్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా మిషన్ భగీరథ నీటిని ప్రతీ రోజు ల్యాబ్‌లో పరీక్షలు చేసిన తరువాతనే నీటి సరఫరా చేస్తామని, నీటి సరఫరాలో ఎలాంటి జీవరాశులు వచ్చే అవకాశం లేదన్నారు. నిత్యం నీటి శుద్ధి పరిశీలన జరుగుతుందని, మిషన్ భగీరథ ద్వారా ఎలాంటి జీవరాశులు పైపులలో వెళ్లే అవకాశం లేదన్నారు.

● కుళాయి పైపులు తొలగించడం వల్లే ..

నాగరాజు గౌడ్, గ్రామ కార్యదర్శి

గ్రామంలో ఉన్న ప్రతీ మంచినీటి ట్యాంకును నెలలో 3 సార్లు శుభ్రం చేయిస్తున్నామని, గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన కుళాయిలకు బిగించిన ఇనుప పైపులను తొలగించి పైపుకు ఎలాంటి మూతలు పెట్టక పోవడం వల్ల పైపుల ద్వారా లోనికి వెళ్లే అవకాశం ఉందని, వర్షాకాలం దృష్ట్యా తొలగించిన పైపులను బిగించాలని కోరారు.



జెండాను ఊరేగిస్తున్న భక్తులు
సాంప్రదాయనృత్యం చేస్తున్న మహిళలు
జెండాకు పూజలు చేస్తున్న భక్తులు

ముగిసిన జెండా జాతర

- ఊరేగింపుగా పూలాంగ్ వరకు జెండా
- భక్తులతో కిటకిటలాడిన

గోల్‌హనుమాన్ చౌరస్తా, పూలాంగ్

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పదిహేను రోజులుగా ఎంతో వైభవంగా జరిగిన జెండా బాలాజీ జాతర ఆదివారంతో భక్తుల గోవింద నామ స్మరణలతో ముగిసాయి. ఆలయంలో వంశపారంపరంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు, జెండాకు ఆలయ వంశపార అర్చకులు అజయ్ సంగ్వాయ్, సంజు సంగ్వాయ్, విజయ్ సంగ్వాయ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రహణం కారణంగా జెండా ఊరేగింపును ఉదయం 10 గంటలకే ప్రారంభించారు. భక్తుల గోవింద నామస్మరణ మేళతాళాలతో ఆలయం నుంచి జెండాను ఉత్సవ మూర్తుల ను సిర్నాపల్లి జానకీబాయి గడి వరకు తీసుకెళ్లి ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి ప్రత్యేక పూజలు జరిపారు. కొద్దిసేపు జెండాను గోల్ హనుమాన్ చౌరస్తా వద్ద నిలుపగా భక్తులు మొక్కులు చెల్లించుకొని పూజించారు. చౌరస్తా వద్ద నిలిచిన జెండాను భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి చక్కెరను సమర్పించుకున్నారు. జెండా శోభాయాత్ర దారి పొడవున భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ చక్కెరను చల్లుతూ భక్తిని చాటుకున్నారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను, జెండాను పూలాంగ్ వరకు తీసుకెళ్లి అక్కడ ప్రతిష్ఠించారు. ఆలయ అర్చకులు జెండాకు, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఉదయం పూటనే జెండా వెళ్తున్న విషయం తెలియక పోవడంతో సాయంత్రం వరకు ఆలయం వద్ద భక్తులు సందడి నెలకొంది. ఐదు రోజుల పాటు పూలాంగ్ చౌరస్తా వద్ద భక్తులు దర్శించుకునే విధంగా జెండాను ఉంచనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రమోద్, కార్యనిర్వాహణ అధికారి వేణు, పాలక మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్

నగరంలోని జెండా బాలాజీని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ దర్శించుకున్నారు. ఆలయంలో కొనసాగుతున్న జాతర ఉత్సవాల్లో ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభస్వాగతం పలికారు. జెండా బాలాజీని జాతర ఉత్సవాల్లో దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేవుని దయతో అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం ఆలయంలో 15 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడం జెండా బాలాజీ మందిర్ ప్రత్యేకత అన్నారు. నాడు తిరుపతికి వెళ్లి దర్శనం చేసుకోని వారికి జెండా బాలాజీ మందిర్ జాతర ఉత్సవంలో పాల్గొని దర్శించుకోవడం వల్ల తిరుమల తిరుపతి దేవస్థానం స్వామివారు దర్శించుకున్న పుణ్యం లభిస్తుందని భక్తులు భావిస్తారని అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన జెండాను దర్శించుకొని పూజలు చేశారు. వేద పండితులు స్వామివారి శేషవస్త్రాన్ని అందించి వేద ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రమోద్, కార్యనిర్వాహణ అధికారి వేణు, ఆలయ పాలక మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.



జెండాకు పూజలు చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జెండా గల్లిలో గల జెండా బాలాజీ మందిర్‌లోని జెండాను, లక్ష్మీవెంకటేశ్వర స్వామిని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త దర్శించుకున్నారు. ఆదివారం జెండా బాలాజీ ఉత్సవంలో పాల్గొని గోత్రనామాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో జెండాను దర్శించుకొని పూజలు చేయడం నాటి నుంచి జరుగుతుందని అన్నారు. వందేళ్ల ఘనమైన చరిత్ర ఉన్న జెండా బాలాజీ మందిర్‌కు ఉందని అన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కిశోర్, ప్రభాకర్, రవీందర్, సతీష్, తదితరులు ఉన్నారు.



జెండా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

లక్ష్మీనర్సింహస్వామి విగ్రహాల ఊరేగింపు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఉత్సవ విగ్రహాలను పౌర్ణమి సందర్భంగా ఆదివారం గ్రామంలోని పుర వీధులుగా ఉండా ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రవి విగ్రహాలతో కలిసి వెళ్లారు. విగ్రహాలను దర్శించుకునేందుకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం రాత్రి చంద్ర గ్రహణం సందర్భంగా ఉదయం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవ విగ్రహాలకు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.



ఖిల్లా డిచ్‌పల్లిలో లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

వరద బాధితులకు వస్త్రాల పంపిణీ

» పాల్గొన్న మాజీ మంత్రి మధుయాష్కీగౌడ్



వరద బాధితులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీ మధుయాష్కీ

రాజంపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండారం, ఎల్లాపూర్‌తండా, నడిమితండా, పలుగుట్ట తండాలను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని పంటలు, ఇళ్లు, రోడ్లను పరిశీలించి తండాలలోని గిరిజనులకు శేషాద్రి ఇండస్ట్రి సహకారంతో వస్త్రాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకారం అందేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావులు బాధితులకు నష్టపరిహారం అందించే విషయంలో చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఆకుల శ్రీనివాస్, లింగాగౌడ్, మండల అధ్యక్షుడు ప్రణీత్‌రెడ్డి, నాయకులు సంపత్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సల్మాన్ పాల్గొన్నారు.

మత్తడి కట్టను పరిశీలించిన ఆర్డీవో

లింగంపేట, సెప్టెంబర్ 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పోల్కంపేటలో ఇటీవల కురిసిన భారి వర్షాలకు పూర్తిగా తెగిపోయిన మత్తడి కట్టను ఆదివరం ఆర్డీవో పార్థసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన చెరువులు, కుంటలకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి పంపించామని త్వరలోనే మత్తడి కట్ట మరమ్మతు పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలియజేశారు. ఆయన వెంట తహసీల్దార్ నరేష్, ఎంపీడీవో నరేష్, ఆర్ఐ కిరణ్, కార్యదర్శి అశ్వక్‌తో పాటు రైతులు ఉన్నారు.

మౌలిక సదుపాయాలు లేని బస్ స్టేషన్



కూలిపోయిన సెప్టిక్ ట్యాంకు



నిజాంసాగర్ బస్ స్టేషన్ ఇదే



నిర్మాణం చేసిన వాటర్ సంపు ఇదే

» సౌకర్యాలు లేక ప్రయాణికుల పాట్లు

» మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించిన ఆర్టీసీ అధికారులు

నిజాంసాగర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ అంటేనే రాష్ట్ర రాజధానిలో ఒక ప్రాముఖ్యత ఉంది. కానీ పాలకులు, అధికారులు ప్రాముఖ్యత సంచరించుకున్న నిజాంసాగర్‌పై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజాంసాగర్ మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు లేక ప్రయాణికులు అనేక పాట్లు పడుతున్నా ఆర్టీసీ అధికారులు, పాలకులు పట్టించుకునే పాపాన పోవటం లేదు. దీంతో ఈ బస్ స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మౌలిక సదుపాయాలు లేకపోవడంతో నరకయాతన పడుతూనే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. మండల కేంద్రంలో 1989వ సంవత్సరం తెలుగు గ్రామీణ ప్రాంత పథకం కింద 18 లక్షల రూపాయల వ్యయంతో సర్వేనెంబర్ 590లో బస్ స్టేషన్ నిర్మాణం చేశారు. అప్పట్లో అధికార యంత్రం మౌలిక సదుపాయాలు కల్పించింది. రాను రాను ఆర్టీసీ అధికారుల నిర్వహణ కొరవడి అవి కనుమరుగయ్యాయి. బస్‌స్టేషన్‌లో మరుగుదొడ్లు, మూత్రశాలలు తాగు నీటి వసతి లేకపోవడంతో ప్రయాణికులు హోటల్ అని ఆశ్రయించి మంచినీటిని తాగుతూ ఉన్నారు. అధికారులు, ఆర్టీసీ బస్ స్టేషన్‌లో తాగు నీటి వసతి కల్పించాలని ఆలోచన కూడా లేకపోవడం విశేషం. తెలంగాణ ప్రభుత్వంలో ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో నియోజకవర్గం ఎమ్మెల్యే నిధులతో బోరు బావిని కూడా తవ్వించిన ఫలితం లేకపోయింది. బస్‌స్టేషన్ ఆవరణలో శిథిలావస్థకు చేరిన మరుగుదొడ్లను ఏళ్ల నుంచి మరమ్మతులు చేయించాలనే ఆలోచన లేకుండా పోయింది. ప్రయాణికులు అత్యవసరాల కోసం బస్‌స్టేషన్ సమీపంలో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని వినియోగించుకుంటున్నారు. 2004 రాజీవ్ పల్లెబాట పర్యటనలో భాగంగా అప్పట్లో ఆర్టీసీ అధికారులు ఆదర బాదరగా బస్‌స్టేషన్‌కు తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి వాటర్ ట్యాంక్ సంపును నిర్మించి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. అధికారులు, పాలకులు మారుతున్నప్పటికీ నిజాంసాగర్ బస్ స్టేషన్‌లో మౌలిక సదుపాయాలపై దిశ సాధించలేక పోతున్నారు. ఇటీవల కాలంలో ఆర్టీసీ ఎమ్మెల్యే నిధులతో బస్ స్టేషన్ ఆవరణ సీసీ యాడ్ నిర్మాణంతో పాటు ఇన్ అవుట్ రోడ్లను కూడా వేశారు. సీసీ రోడ్ నిర్మాణంలో నాణ్యత పరిణామాలు పాటించకపోవడంతో మూణ్నాళ్లకే రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ఈ బస్ స్టేషన్ నుంచి నిత్యం దాదాపు 8 వేల మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రకు వెళుతూ ఉంటారు. కానీ ఈ బస్ స్టేషన్‌లో కనీస వసతులు కల్పించలేకపోతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి నిజాంసాగర్ బస్‌స్టేషన్‌లో మౌలిక సదుపాయా లు కల్పించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్వానంగా ఆరోగ్య కేంద్రాల నిర్వహణ

» విధులకు డుమ్మా కొడుతున్న సిబ్బందిపై అధికారుల చర్యలు శూన్యం

బాన్సువాడ రూరల్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ఆరోగ్య సేవల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోనాపూర్, దేశాయిపేట్, తిరుమలాపూర్, హన్మాజీపేట్, సోమేశ్వర్, బోర్లు, ఇబ్రహీంపట్నం, తిరుమలాపూర్ ఉప కేంద్రాలలో 16మంది ఏఎన్ఎంలకు గానూ 13 మంది ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు 35మందికి గానూ 28మంది మాత్రమే ఉన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాల్లో పల్లె దవాఖాన ద్వారా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొంతమంది ఉద్యోగులు సమయపాలన పాటించక పోగా, మరికొందరూ విధులకు హాజరు కాకపోతే మమ్మల్ని ఎవరు ఏమి చేస్తారనే విధంగా ఉండటంతో ప్రజలకు వైద్య సేవలు అందడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు స్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతుండగా గ్రామీణ స్థాయిలో వైద్య సేవలు అందించాల్సిన కోనాపూర్ పల్లె దవాఖాన సిబ్బంది మాత్రం తమకేమి పట్టనట్లుగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా వైద్యం అంతంత మాత్రమే..

గ్రామీణ స్థాయిలో ప్రజలకు జ్వరం, చిన్నపాటి ప్రమాదాలు, ప్రసూతి, అత్యవసరాలు వచ్చినప్పుడు ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా వైద్యం అందించాల్సి ఉన్నప్పటికీ కొంతమంది ఆరోగ్య ఉపకేంద్రాలలో ఏఎన్ఎంలు ఉద్యోగ విధులను ఎగ్గొట్టిందుకు ఆశ వర్కర్ల చేత పనులు చేయించుకుంటున్నారని, సమయపాలన పాటించక ఉపకేంద్రం తలుపులు మూసివేసి ఉంటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య ఉపకేంద్రాల్లో వైద్య సిబ్బంది లేకపోవడంతో అనివార్యంగా ప్రైవేటు వైద్యుల వద్దకు వెళ్లి అధిక మొత్తం లో డబ్బులు వెచ్చించాల్సి వస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ శూన్యం

సమయానికి ముందే మూసివేసే పల్లె దవాఖానలపై సంబంధిత అధికారులు కనీస పర్యావేక్షణ కూడా చేయకపోవడంతో రోగులకు వైద్య సేవలు అందడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో ఏఎన్ఎంలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలను నమోదు చేసి, రోగికి అందజేసే మందుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. సబ్‌సెంటర్లపై క్షేత్రస్థాయి పర్యావేక్షణ చేయాల్సిన అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని, ఆరోగ్య ఉపకేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు వారానికి నాలుగు రోజులు మాత్రమే విధులకు హాజరై మిగితా రోజులల్లో విధులకు డుమ్మా కొడుతూ గైర్హాజరైనా రోజులలో కూడా హాజరు పట్టికలో హాజరు వేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉపకేంద్రాలను తనిఖీ చేసి విధులకు డుమ్మా కొడుతున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



మూసి ఉన్న పల్లె దవాఖానాలు



మా పంటలను కాపాడండి సారూ


» వరదల్లో కొట్టుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్

» నీళ్లు లేక నెర్రెలు బారుతున్న పొలాలు

పాల్వంచ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాల్వంచ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. పాల్వంచ మండలంలోని భవానీపేట్ గ్రామంలోని బ్రహ్మదేవునిగుట్ట సమీపంలో గ్రామ రైతులకు పొలాలు ఉన్నాయి. ఆరేపల్లి, పోతారం, గూడెం గ్రామాల వాగుల నుంచి వచ్చే నీరు ఒక్కటై పాల్వంచ వాగులోకి వెళ్తుంది. నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో గడ్డె కూలి ట్రాన్స్‌ఫార్మర్ కొట్టుకుపోయింది.

నెర్రెలు బారుతున్న పొలాలు..

వరదలతో పొలాల నుంచి నీరు పోవడంతో భారీగా పంటలు నష్టపోగా మిగిలిన పొలాలకు కాపాడుకుందామని చూస్తే విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీరు లేక పొలాలన్ని నెర్రెలు బారాయి. విద్యుత్ సరఫరా లేక బోరు బావులు నడవకపోవడంతో వరి పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌ను తొందరగా పునరుద్ధరిస్తేనే పంటలు చేతికి వచ్చే అవకాశం ఉందన్నారు.



నీరులేక నెర్రెలు బారిన పొలాలు

రోడ్డుపై సంత

» స్థానికులకు ఇబ్బందులు

» పట్టించుకోని అధికారులు

» మూత్రశాలలు, మరుగుదొడ్లు కరువు

» తాగునీటి కోసం కూడా ఇబ్బందే







రోడ్డుపై కొనసాగుతున్న డిచ్‌పల్లి వారంతపు సంత వ్యాపారాలు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండల కేంద్రంలోని వారంతపు సంత రోడ్డుపై కొనసాగుతున్న అధికారులు కానీ ప్రజాప్రతినిధు లు కానీ పట్టించుకోవడం లేదు. వారంతపు సంత నిర్వాహకులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి ప్రతియేటా రూ.10-15లక్షల వరకు టెండరు పాడి సంతలో వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసుకుంటున్నా కూరగాయల వ్యాపారులకు కానీ, మత్స్య వ్యాపారులు, వస్త్ర వ్యాపారులకు కానీ ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం గమనించదగ్గ విషయం. ముక్కుపిండి చిరు వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న టెండరు నిర్వాహకులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సంతను విశాలమైన స్థలంలో సంతను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బుధవారం సంతలో కనీసం 10 గ్రామ ప్రజలు కూరగాయలు, చేపలు, ఇతర చిరువ్యాపారులు విక్రయాల కోసం డిచ్‌పల్లికి రావడం గమనించదగ్గ విషయం. వారంతపు సంత రోడ్డుపై కొనసాగుతుండటంతో ద్విచక్ర వాహనదారులకు ప్రతీ బుధవారం నరకయాతన ఏర్పడుతుంది. సంత నిర్వాహకులు చిరు వ్యాపారు కోసం, గ్రామీణ ప్రజల కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కేంద్రానికి కనువిప్పు కలిగేలా బహిరంగసభ

(5వ పేజీ తరువాయి)

అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎంత ప్రామాణికమో బీసీ రిజర్వేషన్‌లు కూడా అంతే ప్రామాణికం అన్నారు. రిజర్వేషన్‌లు వస్తేనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని కాంగ్రెస్ నిర్ణయించుకుందన్నారు.

లిక్కర్ రాణిగా నిజామాబాద్‌కు కవిత చెడ్డపేరు తీసుకువచ్చింది

నిజామాబాద్ కొడలిగా పేరు తెచ్చుకున్నప్పటికీ లిక్కర్ రాణిగా అవినీతితో నిజామాబాద్‌కు చెడ్డపేరు తెచ్చిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో తక్కువ సమయంలో ఎవరూ దోచుకోలేని విధంగా కేవలం పదేళ్లలోనే కేసీఆర్ కుటుంబం వేల కోట్లు రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుందని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. దోచుకున్న సొమ్ము వాటాల పంపిణీలో కేసీఆర్ కుటుంబం బజారున పడి కొట్టుకుంటుందన్నారు. కాళేశ్వరం అవినీతిపై స్వయానా కేసీఆర్ కూతురు కవితనే బయటపెట్టిందన్నారు. అన్న కేటీఆర్, బావ హరీష్‌రావులు అవినీతికి పాల్పడ్డారంటూ కవితనే ఒప్పుకుందన్నారు. వీరి అవినీతిపై కవిత ఐదు సంవత్సరాల కిందే మాట్లాడి ఉంటే కాంగ్రెస్ సన్మానం చేసేదన్నారు.కుటుంబమంతా దొంగల ముఠా అని మండి పడ్డారు. కేసీఆర్ పిలిస్తే మళ్లీ కవిత వెళ్లదా అని ఆయన ప్రశ్నించారు. కవితతో కేసీఆర్ ఆడిస్తున్న నాటకంగా అనుమానం ఉందని ఆయన అన్నారు.

కనీవిని ఎరుగని రీతిలో సభ: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డిలో ఈనెల 15న నిర్వహించే సభ కనీవిని ఎరుగని రీతిలో ఉంటుందని అన్నారు. జనగణన, కుల గణన శాస్త్రీయ బద్ధంగా చేశామని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కారుకూతలు కూసినా, కుట్రలు చేసినా, గుడ్డ కాల్చిమీద వేసినా చిత్తశుద్ధితో బీసీబిల్లు తీర్మానంచేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ముందుకు వెళ్తున్నామన్నారు. సభను విజయవంతం చేయడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు.

నిజాయితీ, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు:మంత్రి సీతక్క

నీతి, నిజాయితితో, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రం పంపిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకుంటూ రాజకీయం చేస్తుందన్నారు. కుల గణనలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదన్నారు. సోషల్ ఇంజనీర్, సోషల్ జస్టిస్ జరగాలని బీసీలకు పదవుల పంపకం చేశామని, బీసీలంతా కంకనబద్ధులై సభకు తరలిరావాలని కోరారు.

బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం:మంత్రి పొన్నం ప్రభాకర్

బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదిస్తూ తీర్మానం చేసామన్నారు. తీర్మానాన్ని ఆమోదం కోసం గవర్నర్‌కు పంపిస్తే అక్కడి నుంచి రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్లిందని, బిల్లు ఆమోదం చేయకుండా కేంద్రం మోకాలడ్డు పెడుతోందని తెలిపారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు సంబంధించిన బిల్లును కేంద్రం ఆపోద్దన్నారు.

హామీని నిలబెట్టుకున్నాం : మంత్రి కొండా సురేఖ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని కామారెడ్డి ద్వారా ఎన్నికల్లో ప్రకటించామని, ఇచ్చిన హామీ ప్రకారం తీర్మానం చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. బిల్లు ఆమోదం కోసం గవర్నర్‌కు పంపితే దానిని కావాలని రాష్ట్రపతికి పంపారన్నారు. బిల్లు ఆమోదం కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా కూడా చేసామని, బీసీ బిల్లుకు ఇతర పార్టీలు మద్దతిచ్చినా బీజేపీ అడ్డుపడుతోందన్నారు. బీసీల బిల్లుకు కేంద్రం చట్టం తేవాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు పోరాటం కోసం సమరభేరి మోగించాలని కామారెడ్డిలో సభ నిర్వహిస్తున్నామని, ఈ సభ ద్వారా కేంద్రానికి సంకేతం పంపాలన్నారు. బీసీల బలం చూపేలా సభ విజయవంతం చేయాలని కోరారు.

కామారెడ్డి సభ దద్దరిల్లాలి : మంత్రి వాకాటి శ్రీహరి

ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బీసీ సభ దద్దరిల్లిపోవాలని, దీంతో కేంద్రం గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. బీసీల ఐక్యత మరోసారి చాటి చెప్పాలన్నారు. ఈ సభ బీసీ జీవనమరణ సమస్య అన్నారు. దేశచరిత్రలో బీసీ రిజర్వేషన్లపై ఏ పార్టీ కూడా ధైర్యం చేయలేదన్నారు.

బీసీ ఉద్యమానికి ఊపిరి పోసింది రేవంత్‌రెడ్డి
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

బీసీ ఉద్యమానికి ఊపిరి పోసింది సీఎం రేవంత్‌రెడ్డి అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. బీసీ డిక్లరేషన్ కామారెడ్డిలోనే కాంగ్రెస్ ప్రకటించింది. ఆ హామీ అమలు కాబోతున్న సందర్భంగా విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ విజయోత్సవ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలన్నారు. ఈ సభతో కేంద్రం దిగివచ్చి బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించే విధంగా ఉండాలన్నారు. అంతకుముందు బీసీ విజయోత్సవ బహిరంగసభ నిర్వహించే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో, ఇందిరాగాంధీ స్టేడియాన్ని మంత్రులు పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంపీ సురేష్‌షెట్కార్, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, మదన్‌మోహన్‌రావు, తోట లక్ష్మీకాంతారావు, ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవిందర్‌రెడ్డి, ఆకుల లలిత, ఈరవత్రి అనిల్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల ముఖ్యనేతలు తాహెరిబిన్ హందాన్, కాసుల బాలరాజ్, మానాల మోహన్‌రెడ్డి, కేశ వేణు, మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కైలాస్ శ్రీనివాస్‌రావు, పాక జ్ఞానేశ్వరి రవి, ఇందుప్రియ, మామిళ్ల ఆంజనేయులు, ఉరిదొండ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సర్వజన సంక్షేమ కోసం దక్షయజ్ఞం



ధర్మారావుపేట్‌లో అగ్నిగుండాలలో నడుస్తున్న భక్తులు

సదాశివనగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): సర్వజన సంక్షేమం, ఆయురారోగ్యాలు, పాడిపంటలు చల్లగా ఉండాలని దక్షయజ్ఞ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట్ గ్రామంలో గల వీరభద్రేశ్వర ఆలయ పూజారీ రాజ్‌కుమార్ పంతులు తెలిపారు. ఆదివారం ఆలయంలో వీరభద్రేశ్వర ఆలయ జ్యోతి పరిపూర్ణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం 41రోజులు శ్రావణ జ్యోతి వెలిగించి భాద్రపద మాస వినాయక నిమజ్జనం తర్వాత గ్రామ ప్రముఖులు, ప్రజలు, వివిధ గ్రామాల భక్తుల సహకారంతో స్వామివారికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ, భజన కార్యక్రమాలను నిర్వహించి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేకువజామున మాహా దక్షయజ్ఞం(అగ్నిగుండాలు) కార్యక్రమాన్ని నిర్వహించగా తమ కోర్కెలు నెరవేర్చాలని ఓం నమఃశివాయ అంటూ పెద్దఎత్తున భక్తులు అందులో నడిచి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దమల్లారెడ్డిలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

భిక్కనూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, వ్యాపార దృష్ట్యా ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వవిద్యార్థులు ఒక్కచోట చేరి ఒకరినొకరు క్షేమ సమాచారాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పూర్వవిద్యార్థులు పాఠాలు బోధించిన గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పాతజ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం పూర్వవిద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గణపతి నిమజ్జనం



నిమజ్జన కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్



సిద్ధరామేశ్వరనగర్‌లో నృత్యాలు చేస్తున్న యువతీ, యువకులు



గణపతి నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిలో గణపతి నిమజ్జనం ప్రశాంతంగాజరిగింది.పదకొండు రోజులపాటుపూజలు అందుకున్న గణపయ్యకు శనివారం సాయంత్రం నుండి ఆదివారం సాయంత్రం వరకు భక్తులు ఘన వీడ్కోలు పలికారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనాలలో వినాయక విగ్రహాలను ఉంచి కన్నుల పండువుగా శుభరాత్రి నిర్వహించారు.దారి పొడుగునా భజనలు, బ్యాండ్ చప్పుల్లు, నృత్యాల హో రుతో వైభవంగా సాగిన వినాయక నిమజ్జనంలో అడుగడుగునా గణపయ్యకు



రాజంపేటలో గణపతిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

జనం నీరాజనం పలికారు. గణపతి బొప్పా మోరియా జై గణేశా య..జై జై గణేశాయ..అంటూయువతీ యువకులు చేసిన నినాదాలువిన్పంటాయి. బాణాసంచా కాలుస్తూ సౌండ్ బాక్స్‌కు యువత చేసిన తీన్మా ర్ డ్యాన్స్‌లు అదుర్స్ అనిపించాయి.అతివేగకోలాహాలు చిన్నారుల కేరింతలు విఘ్నే శ్వరుడిని ఎల్లారెడ్డి పెద్ద చెరువులో నిమజ్జనం చేశా రు. పోయి రా గణప య్యా అంటూ గంగమ్మ ఓడికి చేర్చారు. నిమజ్జనానికి ముందు మండపాల వద్ద లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యు వకు లు ఉత్సాహంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. లడ్డుల వేలం జోరు గా సాగింది. గణపతి లడ్డు దక్కించుకోవడానికి పలువురు పోటీ పడ్డా రు. మధ్యన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పో లీసులు, మున్సిపల్,విద్యుత్,ఫైర్అధికారులు,బందోబస్తు ఏర్పాట్లునిర్వహించారు.

● పర్యవేక్షించిన ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం పరిధిలో ఉన్న పెద్ద చెరువు వద్ద అధికారులు గణపతుల నిమజ్జనం ఏర్పాటు చేశారు. అక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ఆర్డిఓ పార్థసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులలో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లను విద్యుత్ డిఈ విజయ సారధి పట్టణ కేంద్రాల్లో పర్యవేక్షించి అధికారులతో శనివారం సాయంత్రం వరకు అవసరం ఉన్న చోట కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి వైర్లను పైకి అమర్చారు. అన్ని శాఖల సమన్వయంతో ఎల్లారెడ్డిలోగణపతి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

సిద్ధరామేశ్వరనగర్‌లో గణేష్ నిమజ్జనం

భిక్కనూరు: భిక్కనూరు మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించిన ట్రాక్టర్లు, ఇతర వాహనాలపై గణనాథులను పెట్టి గ్రామంలోని ప్రధాన వీదుల గుండా ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో యువతీ, యువకుల నృత్యాల నడుమ రంగులు చల్లుకుంటూ ఊరేగించారు. అనంతరం సాయంత్రం గ్రామంలో కుంటలో గణనాథులను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కుంట వద్ద పోలీసులు, వీడీసీ ప్రతినిధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు గ్రామస్తులు,అధికారులు నిర్వహించారు. 11 రోజుల పాటు భక్తులతో పూజలు అందుకున్న గణనాథుడి ఊరేగింపు గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నపెద్దతేడా లేకుండా ప్రతి ఒక్కరూ భజన కార్యక్రమంలో తమ వంతుగా పాలుపంచుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండాపోలీసుశాఖ, విద్యుత్, పంచాయతీశాఖలు పకడ్బందిగా చర్యలు చేపట్టారు. రాత్రి 8 గంటలలోపు పూర్తిగా దేవునిచెరువులో నిమజ్జనం జరిగిందని గ్రామపెద్దలు,అధికారులు తెలిపారు.

ఉపాధ్యాయుడికి రాష్ట్రస్థాయి అవార్డు



రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరిస్తున్న నాగరాజు



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్థులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బీర్కూర్,సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలానికి చెందిన నాగరాజు అనే ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా బీర్కూర్ లయన్స్ క్లబ్ వారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం నాగరాజు పేరును పంపించారు. అయితే రాష్ట్ర స్థాయి లయన్స్ క్లబ్ 320డీ వారు ఉత్తమ ఉపాధ్యాయుడీగానాగరాజు పేరును సెలెక్ట్ చేశారు. ఈ మేరకు నాగరాజును హైదరాబాద్‌కు పిలిపించి ఆయనకు ఘన సన్మానం చేశారు. అనంతరం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. నాగరాజుకు బీర్కూర్ మండల ఉపాధ్యాయులు,ప్రజలుఅభినందనలు తెలిపారు.

భిక్కనూరు:రాష్ట్రస్థాయిఉత్తమఉపాధ్యా యుడిగా ఎంపికై అవార్డు అందుకున్న భిక్కనూ రు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన ముదాం స్వామిని గ్రామ మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు, గ్రామ స్థులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకున్న స్వామి రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలోని పాఠశాల గతంలో మూతపడగా దానిని ప్రారం భించేలా కృషిచేసి గ్రామస్థులను ఒప్పించి గ్రామానికి చెందిన 200లమంది విద్యార్థులను మరల పాఠశాలో చేర్చే విధంగా కృషిచేశాడని అన్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను అన్నిసౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు మెదుదుల రాజయ్య, సభ్యులు నర్సిం లు, సురేష్, తిరమలేష్, నరేష్, రమేష్, భాస్కర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

మాచారెడ్డి: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా చుక్కాపూర్ పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు సురభి దేవేందర్‌రావును సన్మానించారు. ఈ మేరకు శాలువతో సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

సీఎంని కలిసిన పోచారం భాస్కర్‌రెడ్డి



సీఎంని కలిసిన పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

నేడు బీర్కూర్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ సమావేశం

బీర్కూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జుబేర్ తెలిపారు. ఆదివారం బీర్కూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సమావేశానికి ఎంపీటీసీల ఫోరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి, కోటగిరి మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, నార్ల రత్నకుమార్ హాజరు అవుతున్నట్లు జుబేర్ తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయకులకు, శ్రేణులకు తగు సూచనలు, సలహాలు అందజేస్తారని ఆయన తెలిపారు.పార్టీనాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని జుబేర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు డాక్టర్‌బాలకృష్ణ, కొర్రిశివకుమార్ యాదవ్, మేకలరాములు, సాయిలుయాదవ్ పాల్గొన్నారు.

టీజీపీఏ ఉమ్మడి జిల్లాల మీడియా ప్రతినిధిగా గంగన్న

బీర్కూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మీడియా ప్రతినిధిగా బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కాదేపురం గంగన్నను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీజీపీఏ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాదేపురం గంగన్న మాట్లాడుతూ జిల్లా కమిటీ ఎన్నికలో భాగంగా తనపై నమ్మకం ఉంచి తనను ఉమ్మడి జిల్లా మీడియా ప్రతినిధిగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని, ఉమ్మడి జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలల్లో గల సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యార్థుల చదువు పట్ల కృషి చేస్తానని అన్నారు. తనను ఉమ్మడి జిల్లా మీడియా ప్రతినిధిగా ఎన్నుకున్న ప్రతీ గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలను తెలిపారు.

బీర్కూర్‌లో విజేతలకు బహుమతుల ప్రధానం

బీర్కూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ నవ చైతన్య గణేష్ మండలి వద్ద వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, నృత్య, జీకే, డ్రాయింగ్, పాటలు, తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ సభ్యులు బహుమతులు అందజేశారు. అనంతరం గణేష్ మండలి నిర్వాహకులు లయన్స్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సితాలే రమేష్, సభ్యులు మేకల విటల్, రషీద్, కొట్టురి సంతోష్, శ్రీ నవ చైతన్య గణేష్ మండలి సభ్యులు శ్రీకాంత్, యోగి, నాగరాజు, శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల పోట్లాట

● పరస్పర దాడులు , గాయపడిన పీడీ

బాన్సువాడటౌన్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉపాధ్యాయులు శనివారం పోట్లాడిన సంఘటన బాన్సువాడ పట్టణంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పీడీ , ఇన్‌చార్జి హెచ్‌ఎంల మధ్య మాట , మాట పెరిగి అది కాస్త గొడవకు దారితీసింది. ఈ గొడవలో పీడీకి గాయాలు కాగా మిగతా ఉపాధ్యాయులు వెంటనే ఆయనను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తలపై గాయం అయ్యిందని , తనపై దాడికి పాల్పడిన సదరు ఇంచార్జి హెచ్‌ఎంపై పీడీ పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని సీఐ అశోక్ తెలిపారు.

మిషన్ భగీరథ నీరు రాక ఇబ్బందులు

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 07 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి గ్రామంలో బోయివాడకు మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆదివారం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పథకం ప్రారంభం అయిన నాటి నుండి తమ కాలనీకి నీరు రావడం లేదని, ఈ విషయం గురించి ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకవచ్చిన ఫలితం లేకుండ పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కాలనీలో ఉన్న సింగిల్ ఫేజ్ మోటారు నుండి నీరు సరఫరా చేస్తున్నప్పటికి అవి సరిగ్గా రావడం లేదన్నారు. గతంలో ఈ ప్రాంతంలో వేసిన బోరు బావి నుండి నీరు సరఫరా అవుతున్నప్పటికి నీటి కొరత తీరడం లేదని వాపోతున్నారు. మిషన్ భగీరథ పథకం ప్రారంభం అయి సంవత్సరాలు గడుస్తున్న తమ సమస్యను అధికారులు పరిష్కరించడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పదించి తమకు మిషన్ భగీరథ నీరు సరఫర అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాలనీలో నీటి కొరత విషయమై గ్రామ కార్యదర్శి ప్రదీప్‌ను వివరణ కోరగా కాలనీకి మిషన్



తాగునీటి కోసం ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

భగీరథ నీరు రాని మాట వాస్తవమేనని, దీనికి ప్రత్యామ్నయంగా కాలనీలో నీరు సరఫరా చేసేందుకు గాను పక్కన ఉన్న సింగిల్ ఫేజ్ మోటార్ ద్వారా నీరు అందిస్తున్నామన్నారు.

వరద ప్రాంతాల్లో హెల్త్ క్యాంప్



పాల్కంపేటలో మందులను పంపిణీ చేస్తున్న వైద్యులు

లింగంపేట, సెప్టెంబర్ 7 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలో ఇటీవల భారీ వర్షాలకు అత్యధికంగా నష్టపోయిన పొల్కంపేట, కన్నాపూర్ కోమట్‌పల్లి, పోతాయిపల్లి గ్రామాల ప్రజల కోసం కలెక్టర్ ఆహ్వానం మేరకు రామకృష్ణ మఠ్ ఆధ్వర్యంలో ఆదివారం పొల్కంపేట రైతు వేదికలో మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. కాంప్‌లో మొత్తం 252మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో నరేష్‌ల, కార్యదర్శి అశ్వక్‌లతో పాటు వైద్యసిబ్బంది ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

గాంధారి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలకేంద్రానికి చెందిన పత్తి వెంకట్ గత నాలుగురోజుల క్రితం మరణించగా ఆయన కుటుంబానికి గాంధారి ఉన్నత పాఠశాలకు 1996-97బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి స్నేహితులు నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు బాల్‌కిషన్, మాజీ కోఆప్షన్ మెంబర్ ముస్తాబాద్, నీల రవి, రాజు, రమేష్, కృష్ణ, శివ, విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నగదు అందజేత

కామారెడ్డిటౌన్,సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): అధికవర్షాలు,వరదల వల్ల నష్టపోయిన బ్రహ్మణ కుటుంబాలకు బ్రహ్మణ వికాసపరిషత్, బ్రహ్మణ సమాఖ్య సంయుక్తంగా ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నగదు, వస్త్రాలు, నిత్యవసర వస్తువులు ఆదివారం అందిం చారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మణ వికాసపరిషత్ అధ్యక్షుడు అర్జున రావు, కార్యదర్శి రామ్మోహన్, త్రిశక్తి ఆలయకమిటి అధ్యక్షుడు భాస్కర్ రావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌శర్మ, కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

నీట మునిగిన పంటను కాపాడుకోవాలనే ప్రయత్నంలో రైతు



పంటకు పిచికారి చేస్తున్న రైతు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి):ఇటీవల ఎడతెరిపి లేకుం డా కురిసిన భారీ వర్షానికి నీట మునిగి తేలిన వరి పంటను కాపాడు కోవడానికి ఓ రైతు ప్రయత్నం చేస్తూ ఆదివారం కనిపంచాడు. ఎల్లారెడ్డి మండల పరిధిలోని తిమ్మారెడ్డి గ్రామ సమీపంలోని చీమల వాగు భారీ వర్షానికి ఉద్రిక్తంగా ప్రవహించి సమీప పొలాలు నీటిలో మునిగిపోయాయి. నిటారుగా పెరగా ల్సిన వరి పంట వంగిపోవడంతో ఓ రైతు మందు పిచికారి చేసి కాపాడు కునే ప్రయత్నం చేయడం గమనార్హం.

ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు విజయవంతం చేయండి

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు మధ్యాహ్నం 1.30 గంటలకు నిర్వహించే సమావేశానికి మండల ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎంపిడివో అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఉపాధ్యాయులు హాజరు కావాలని సూచించారు.

లడ్డూ దక్కించుకున్న మాజీ ఎంపీపీ మనుమడు

బాన్సువాడ రూరల్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామంలోని శివపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో 27వ వార్షికోత్సవ గణేష్ ఉత్సవాల్లో బాగంగా శనివారం రాత్రి నిర్వహించిన లడ్డూ లక్కీ డ్రాలో మాజీ ఎంపీపీ ప్రకాష్ జ్యోతి మనుమడు మన్విత్ రూ.100టికెట్‌తో లక్కీ డ్రాలో గణేష్ లడ్డూను గెలుపొందినట్లు నిర్వహాకులు తెలిపారు. ఈ మేరకు మన్విత్‌కు వారు లడ్డూను అందజేవారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుఎతూ గణేశుడి దయతో లక్కీ డ్రాలో లడ్డూను గెలుపొందడం ఎంతో ఆనందంగా ఉందని, గణేశుడి కృపతో గ్రామంలోని ప్రతీ ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని గణేశుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు రామస్వామి, అఖిల్, బాలు, రామ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కొచ్చేరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొచ్చేరి మైసమ్మ తల్లి అని అన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- గాటి
ప్రియ 35- మదరాసి
దర్శన్- బాగి - 4

బాన్సువాడ

మహేశ్వరి	ఘాటీ
వెంకటేశ్వర	మదరాసి

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.160	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230